సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,18 అక్టోబర్ 2024





# ప్రగతి కోసమే పల్లె పండుగ

**– పల్లె పండుగతో గ్రామాలకు పూర్వ వైభవం – ఎమ్మెల్యే చినరాజప్ప**

**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** ప్రగతి కోసమే పల్లె పండుగ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్‌లు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారని, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం పెద్దాపురం మండలంలో పల్లె పండుగ ప్రారంభోత్సవాల కార్యక్రమంలో ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో కాండ్రకోట, గోరింట, వడ్లమూరు గ్రామాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబులు పాల్గొని శంఖుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె పండుగతో గ్రామాలకు పూర్వ వైభవం వస్తుందని, ఈ పనులన్ని సంక్రాంతికి పూర్తిచేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, త్వరితగతిన పనులు పూర్తి చేయలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మీ, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, గోరింట సర్పంచ్ పచ్చిపాల నేరీ కుమారి సత్తిబాబు, ఎంపిటిసి పచ్చిపాల సతీష్, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, పచ్చిపాల దొరబాబు, మర్లావ సర్పంచ్ తోట రామకృష్ణ, దేవళ్ళ సతీష్, దేవళ్ళ బోస్, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పిఆర్ జెఇ శ్రీనివాసరావు, ఏపిఓ ప్రభాకర్.

# సుధాకర ఇన్ఫోటెక్(ఏఎంఆర్) సంస్థ అక్రమ వసూళ్ళు..!




## మైనింగ్ రాయల్టీ దొంగ రశీదులతో దందా

- మైనింగ్ యజమానులపై బెదిరింపులు - దౌర్జన్యాలు
- యధేచ్చగా అక్రమాల పరంపర!
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మైనింగ్ శాఖ పూర్తిగా నిర్వీర్యం
- హైదరాబాద్‌కి చెందిన గుత్తేదారు సంస్థసుధాకర ఇన్ఫోటెక్‌కు రాయల్టీ వసూళ్ళ అప్పగింత
- సుధాకర సంస్థ స్వంతంగా చెక్‌పోస్టుల ఏర్పాటు రౌడీ రాజకీయం
- రాయల్టీ వసూళ్లకి సొంత రశీదు సృష్టించి అక్రమమైనింగ్‌కు సైతం ఇతోధిక సహకారం
- అక్రమార్కులతో మిలాఖత్కైన వివిధ శాఖల అధికారులు
- లీజులు లేని అక్రమ మైనింగ్‌కు పెద్ద ఎత్తున దొంగ రశీదులు
- కాకినాడ జిల్లాలో 28 చోట్ల చెక్‌పోస్టులు భారీ వసూళ్లు
- చెక్‌పోస్టులో సిబ్బందికి చాలీచాలని జీతాలు
- ఇఎస్ఐ, పిఎఫ్ ఊసే లేదు
- ప్రభుత్వానికి రూ.కోట్ల సీనరేజి బకాయిలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గుత్తేదారు సంస్థ సుధాకర ఇన్ఫోటెక్ (ఏఎంఆర్‌సిబ్బంది)అక్రమాలు,బెదిరింపులు,దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. కాకినాడ జిల్లాలో 28 చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసిన ఆ సంస్థ అక్రమంగా రూ.100 కోట్లకు పైగా ప్రతీ నెలా సంపాదిస్తు కూటమి ప్రభుత్వ ఖజానాకు భారీగా కన్నం పెడుతున్నారని లీజు క్వారీల యజమానులు ఆరోపిస్తున్నారు. పేనుకు పెత్తనమిస్తే... తలంతా గొరిగిందన్నట్లుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుధాకర ఇన్ఫోటెక్ సంస్థ ముసుగులో అరాచకం సాగుతోంది. రూపాయి పెట్టుబడి లేకుండా... రాష్ట ప్రభుత్వాన్ని మోసం చేసి, రాష్ట్రప్రభుత్వ ఖజానాకి తూట్లు పొడుస్తూ వందల కోట్లు అక్రమంగా ఎలా సంపాదించవచ్చో అన్ని మార్గాల్లో సుధాకర ఇన్ఫోటెక్ సంస్థ ఎండి సుధాకరరెడ్డి అక్రమాల పర్వం అలా సాగుతోందని అంటున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఖనిజసంపదను తరలించే వాహనాల నుంచి సీనరేజి వసూళ్ళలో సుధాకర సంస్థ అడ్డగోలుగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వానికి రూపాయి చెల్లిస్తే తన సొంత జేబులోకి వెయ్యి రూపాయలు అక్రమంగా చేరేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. గత సర్కార్‌తో 2023 ఏప్రియల్ 18లో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వ అనుమతులు పొందిన గనుల నుంచి సరుకులు తరలించే లారీల వద్ద రాయల్టీ వసూళ్ళు చేసేందుకు రెండు సంవత్సరాల కాల వ్యవధితో ఒప్పందం చేసుకుంది. వైఎస్సార్సీపీ హయాంలో పెట్రేగిపోయిన సుధాకర సంస్థ మైనింగ్ రాయల్టీ రశీదుల కుంభకోణం ఇప్పటికీ అలాగే కొనసాగుతూనే ఉంది. గత ప్రభుత్వంలో మైనింగ్ యజమానులపై బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడినట్లు ఆ సంస్థపై ఆరోపణలున్నాయి. కానీ కూటమి ప్రభుత్వంలోనూ అక్రమాల







పరంపరను యధేచ్చగా కొనసాగిస్తూ చిన్న చిన్న వారిని కూడా ఇబ్బందులు పెడుతూ బరితెగించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. దొంగ రాయల్టీ రశీదులతో లీజులు లేని అక్రమ మైనింగ్ యజమానులపై జులుం చేస్తూ రోజూ కోట్ల రూపాయల అక్రమ వసూళ్ళకు తెగబడ్డారు. దొంగ రశీదులతో కూటమి ప్రభుత్వ ఖజానాకు తూట్లు పడేలా సుధాకర ఇన్ఫోటెక్ సంస్థ అక్రమ వసూళ్ళపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

# రోడ్ ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రయాణంలో గాయపడిన టిడిపి కార్యకర్త ను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి గురు వారం పరామర్శించారు.దేవీపట్నం మండలం వి.రామన్న పాలెం పంచాయతీ వెలగపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కొండ్ల చిన్న కొండారెడ్డి ఇటీవల రోడ్డు ప్రయా ణంలో జారి పడిపోవడంతో తలకు బలమైన గాయం తగిలింది. ఇంటి వద్ద ఉన్న బాధిత గిరిజనుడు కొండారెడ్డిని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరామర్శించడం జరిగింది. ఆ తర్వాత అదే గ్రామంలో వెలగపల్లి నుంచి లక్ష్మీపురం వెళ్లే దారిలో ఉన్న గుంపెనపల్లి వాగును ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరిశీలించడం జరిగింది. వాగుపై వంతెన నిర్మాణా నికి నిధులు మంజూరుచేయాలని గిరిజనులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వంతెన లేకపోవడం భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో తీవ్రఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రోప్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా దీనిపై ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమ ంలో దేవీపట్నం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోసు లచ్చన్న దొర, టిడిపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఏలేటి కృష్ణమోహన్, ధర్మరాజు పాల్గొన్నారు.

# బాణసంచా అక్రమంగా నిల్వ చేస్తే కఠిన చర్యలు

**– పిఠాపురం పట్టణ ఎస్సై వి.మణికుమార్**



**పిఠాపురం,మేజర్‌న్యూస్:**ఎటువంటి అనుమతులులేకుండా అక్రమంగా బాణ సంచా నిలువ చేసినా, తయారు చేసినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిం చినా...చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పిఠాపురం పట్టణ ఎస్ఐ వి.మణికుమార్ హెచ్చరించారు. మీడియా ప్రతినిధులతో ఆయ న మాట్లాడుతూ... రానున్న దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా తయారు చేసేవారు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని, తయారుచేసిన బాణసంచా నిల్వ చేసేటప్పుడు తగినజాగ్రత్తలు తీసుకోవాలని, నివాస గృహాల మధ్య, రద్దీ ప్రాంతాల్లో..ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వచే యరాదని సూచించారు.తగినఅనుమతులుపొందినబాణసంచా విక్రయ దారులు మాత్రమే తగుజాగ్రత్తలతో బాణసంచాను విక్రయించాలని,అనుమతిలేనివారుబాణాసంచా విక్రయించ రాదన్నారు. పిఠాపురం పట్టణ పరిధిలో గల బంగారమ్మ రావిచెట్టు సెంటర్, చిట్టోడి తోట ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన బాణ సంచాను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నివాసగృహాలఎక్కడైనాఆక్రమంగా బాణసంచాను నిలువ చేసినా, తయారు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఎమ్మెల్యే కొండబాబుకి కృతజ్ఞతలు తెలియజేసిన సార్టెక్స్ రైస్ మిల్ కార్మికులు



**కాకినాడ,మేజర్‌న్యూస్:**కాకినాడపోర్ట్ ఏరియాలో రైస్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న షార్ట్ టెక్స్ రైస్ మిల్‌ల నిర్వహణకు అనుమతులు రద్దు చేసిన కారణంగా పనులు లేక అవస్థలు పడుతున్న కార్మికుల పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి షార్ట్ టెక్స్‌రైస్ మిల్లులకు అనుమతి మంజూరు చేయించిన సందర్భంగా శాసనస భ్యులు వనమాడి కొండబాబుని ఆయన స్వగృహం నందు సార్టెక్స్ రైస్ మిల్ ఓనర్స్ మరియు కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా షార్ట్ టెక్ రైస్ మిల్ కార్మికులు మాట్లాడుతూ పోర్ట్ ఏరియాలో నడుస్తున్న షార్ట్ టెక్స్ రైస్ మిల్ అనుమతులు రద్దు చేసిన సందర్భంగా పనులు లేక ఇటువంటి ఆదాయములేక గతమూడునెలలుగా అనేక ఇబ్బందులకు ఎదుర్కోవడం జరిగిందని, మా కార్మికుల సమస్యలను కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు దృష్టికి తీసుకువెళ్లగా శాసనసభ్యులు వనమాడికొండబాబు తమసమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు సివిల్‌సప్లైమంత్రి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సార్టెక్స్ రైస్ మిల్ నిర్వాహనకు అనుమతులు మంజూరు చేయించి తమను ఆదుకున్న సందర్భంగా నేడు శాసన సభ్యులుని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.

# రాజులకే రారాజు శ్రీకృష్ణ దేవరాయ

**– ఎమ్మెల్యేలు పంతం, వనమాడి**

**– దేశ భాషలందు తెలుగు లెస్స అని చెప్పిన మగధీరుడు..వాసిరెడ్డి**

**– ఆంధ్రా కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయలు 495వ వర్ధంతి**



**కాకినాడ రూరాల్, మేజర్‌న్యూస్ :** ప్రజాపాలనలో రాజులకే రారాజు శ్రీకృష్ణ దేవరాయలవారు అని రూరల్ ఎమ్మెల్యేలు పంతం నానాజీ, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, దేశ భాషలందు తెలుగు లెస్స అని చెప్పిన మగధీరుడు, కాపు జాతికే వన్నెతెచ్చిన గొప్ప మహారాజు అనిఆంధ్రా కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి యేసుదాసు కొనియాడారు. స్థానిక ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్ కాపు కళ్యాణమండపం జంక్షన్ వద్ద ఆంధ్రా కాపు సద్భావన సంఘము గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకరరావు, కార్యదర్శి చట్నీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహారాజ ఆంధ్రభోజ శ్రీకృష్ణ దేవరాయలు 495వ వర్ధంతి సందర్భంగా రాయలవారికి గజమాల వేసి ప్రజా ప్రతినిధులు, ఘననివాళి అర్పించి జోహార్ శ్రీకృష్ణ దేవరాయ, జయహెూ శ్రీకృష్ణ దేవరాయ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ ఎప్పుడు మన దేశ అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే రాయలవారి కాలం నుండి పరిపాలన గుర్తు చేసుకోవాలని, 500 సంవత్సరాల క్రితమే రాయల పాలన ఒక స్వర్ణ యుగంగా చరిత్ర చెబుతుందని, రత్నాలు రాశుల కింద పోసి అంగట్లో అమ్మేవారిని గుర్తు చేశారు.
ఆయన కాలంలోనే ముఖ్యమంత్రి, మంత్రులు పరిపాలన దక్షితకు దిక్సూచి శ్రీకృష్ణదేవరాయలుఅనికొనియాడారు.
ఈ కార్యక్రమంలో కాకినాడ తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, కాపు సద్భావన సంఘం ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభి రామయ్య, అడపాప్రకాష్‌నాయుడు,కోశాధికారి రంగ నాయకులు, మీడియా ప్రతినిధి బిందాన సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి లక్ష్మణరావు, సీతయ్య దొర, తుమ్మలపల్లి వాసు, దామిశెట్టి శ్రీను, కోప్పిశెట్టి శ్రీను, కోన సోమేశ్, రెడ్డినం రాజా, కర్ణాసుల సత్యనారాయణ, నూకల బలరాం, కనపర్తి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సాహిత్యానికి ఆద్యుడు మహర్షి వాల్మీకి

**– డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిగురువుగా,ఆదికవిగా ప్రసిద్ధి చెందిన శ్రీమద్రామాయణ విరచితులు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి డాక్టర్ బిఈవిఎల్ నాయుడు పూలమాలలు వేసి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి విరచిత రామాయణ కావ్యం నాటికి నేటికి మార్గదర్శకమని రామాయణంలో పొందుపరచిన పాత్రలను చిత్రించిన తీరు, వారి గొప్ప తనం, నడవడి ప్రతి ఒక్కరు తెలుసుకుని పాటించాలని అన్నారు. మానవ మనుగడ ఎలా ఉండాలో సూచించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని, శ్రీ రాముడు, సీతా దేవి, హనుమంతుడు, రావణుడు వంటి పాత్రల ద్వారా జీవిత సత్యాలను ప్రపంచానికి చాటారని అన్నారు. హనుమంతుని భక్తి, మాటలనేర్పరితనం, శక్తి సామర్థ్యాలు విద్యార్థులు తెలుసు కోవాలని, శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు నైతికంగా అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలను జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ వివిఎస్ఎన్ కుమార్,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టితేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# తరుణ్, శ్రియా శరణ్ సందడి చేసిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 2..

**– ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో..!**




**రాజమహేంద్రవరర,మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించే ఛానల్ జీ తెలుగు. నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికిగానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్‌ని ఘనంగా నిర్వహించింది. టాలీవుడ్ ప్రము ఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా, రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ ఆదివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 మరోసారి వారిని అలరించేందుకు సిద్ధమైంది. ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మేఘసందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్కి మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చింది. యాంకర్ వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్‌తో వీక్షకుల్లో ఉత్సాహం నింపింది. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగింది. శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచినసన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారు.తరుణ్తో జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్పెర్ఫామెన్స్ షోకి హైలెట్గా నిలిచాయి. ఉత్తేజకరమైన, వినోదభరితమైన, భావోద్వేగభరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మీప్రియమైన తారలు వారి అసాధారణ ప్రతిభ,సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్ఠాత్మక జీ కుటుంబం అవార్డులు 2024 అందుకున్నక్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగంకండి..!

# 9వ రోజుకు చేరిన ఎల్ఐసి ఏజెంట్ల ఆందోళన

**– పిఠాపురం ఎల్ఐసి కార్యాలయం వద్ద ఎల్ఐసి ఏజెంట్ల ఆందోళన**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ఎల్ఐసి ఏజెంట్ల మనుగడ దెబ్బ తినే విధంగా మేనేజ్మెంట్, ఐఆర్‌డిఏ తీసుకున్న నిరంకుశ విధానాలకు నిరసనగా... లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఎల్ఐసి ఏజెంట్లు చేపట్టిన ఆందోళన గురువారం 9వ రోజుకు చేరుకుంది. పిఠాపురం బ్రాంచ్ కార్యాలయం వద్ద ఎల్ఐసి ఏజెంట్స్ ఐక్యత వర్ధిల్లాలి, లియాపీ జిందాబాద్ జిందాబాద్ అంటూ నినదించారు. క్లా బ్యాక్ క్లాజ్ రద్దు చేయాలని, పాలసీలపై జీఎస్టీని రద్దు చేయాలని, పాలసీలను పాత పద్ధతిలోనె కొనసాగించాలని, బోనస్ పెంచాలని, అన్ని పాలసీలపై ఏజెంట్ల కమిషన్ ను పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏజెంట్అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు లోకా రెడ్డి రామకృష్ణ, కె.వి.వి సత్య నారాయణ, సభ్యులు కె.రాంబాబు, పండు రాఘవులు, పొలిమేరు రాజబాబు, ఎన్ నాగరాజు, సిహెచ్ ప్రసాద్, చింత అప్పారావు, ఉడత రామచంద్రరావు పాల్గొన్నారు.

## ఛండీహెూమంలో పాల్గొన్న భక్తులు




పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు గురువారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి. శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం నందు వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజా, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు.

## గ్రామల అభివృద్ధి పల్లె పండగ కార్యక్రమం యొక్క లక్ష్యం - కణితి మధు



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ల ఆదేశాలమేరకు పల్లె పండుగ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పల్లె పండగ కార్యక్రమం యొక్క లక్ష్యమని, పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి శ్రీకారం చుట్టబోతుందని, లక్ష్మీపురం పంచాయతీలో 2024- 2025 సంవత్సరానికి గాను సుమారు రూ.75 లక్షలు వ్యయంతో లక్ష్మీపురం పంచాయతీలో పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు మొల సతీష్, సర్పంచ్ సరోజిని, సెక్రెటరీ కిరణ్ నాయుడు, సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ దాసు లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు వాసం శెట్టి రామకృష్ణ, రైతులు గ్రామస్తులు బూర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉల్లాసం కార్యక్రమం




**- జిల్లా కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** "ఉల్లాస" కార్యక్రమంలో భాగంగా ఆర్థిక, సామాజిక, విధి నిర్వహణలో, డిజిటల్ అభ్యాసం పై నిరక్షరాస్యత కలిగిన వారిలో అవగాహన పెంపొందించే దిశలో సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసాన్ని అర్థం చేసుకోవడంపై సెన్సిటివ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పిప్రశాంతి పేర్కొన్నారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో వయోజన విద్యా, ఇతర అనుబంద శాఖల అధికారులతో ఉల్లాస్ కార్యక్రమం పై తొలిసారి జిల్లా స్థాయి కమిటీ అధికారులతో వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా విధుల నిర్వహణలో, ఆర్థిక, డిజిటల్ అభ్యాసంలో జిల్లాలోని ఆరు మండలాలు పరిధిలో నిరక్షరాస్యత కలిగిన 5,087 మందిని గుర్తించటం జరిగిందన్నారు.రంగంపేట రాజానగరం బిక్కవోలు చాగల్లు పెరవలి నిడదవోలు మండలాల పరిధిలోనీ వారికి 200 గంటలు శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా నవంబర్ 5 నుంచి 2025 మార్చి 15 వరకూ తేదీలను ఖరారు చేసినట్లు తెలిపారు. సంబంధిత నిరక్షరాస్యత కలిగిన వారినీ గుర్తించే బాధ్యత జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చేపట్టవలసి ఉంటుందని పేర్కొన్నారు. డిఆర్‌డిఎ, ఐసిడిఎస్, గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసే సిబ్బందినీ ,స్వయం సహాయక సంఘాల మహిళలనీ, వివోలని కూడా గుర్తించి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పది మందికి ఒకట్రైనర్ అందుబాటులో ఉండేలా జిల్లా విద్యా అధికారి ఉపాధ్యాయుల ఎంపిక , ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సీఆర్పీలను మాస్టర్ ట్రైనర్లగా గుర్తింపు చేపట్టాలని పేర్కొన్నారు. మూడు సంవత్సరాలు పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. టాటా గ్రూప్ ఆఫ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమానికి రూప కల్పన చేసినట్లు తెలిపారు. జిల్లాస్థాయి కమిటీలో కలెక్టర్ ,పిడి డిఆర్డిఎ,జిల్లా పంచాయతి అధికారి, జిల్లా విద్యా అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి, గ్రామ వార్డు సచివాలయ అధికారి, సభ్యులుగా, జిల్లా వయోజన విద్య అధికారి సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం అమలుకు సమయపాలన నిర్దేసించడం జరిగిందని,జిల్లా కమిటీచే కన్వర్జెన్స్ మీటింగ్‌లో కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయడం జరగాలన్నారు. జిల్లావయోజన విద్యా అధికారి పి.పోశయ్యా నాయుడు వయోజన విద్య తదుపరి సమన్వయశాఖల ఆద్వర్యంలో 24.10.2024 వరకు సూచించిన ప్రొఫార్మాలో అభ్యాసకులు మరియు గ్రామ శిక్షకులు గుర్తింపు ,అనుగుణంగా సర్వే మరియు నమోదు పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు.

మండలస్థాయి కమిటీలో ఎంపీడీవో ఏపీ డిఆర్డిఏ సిడిపిఓ ఎంఈఓ ఏపీఓ (ఏ ఈ) లు ఉంటారని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్స్‌కి రాష్ట్ర స్థాయిలో 25.10.2024 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గుర్తించిన మండల స్థాయి ట్రైనర్ లకి 29.10.2024 శిక్షణ, అనంతరం మండలస్థాయిశిక్షణ 02.11.2024 నిర్వహించాలని పేర్కొన్నారు.సర్వేలో గుర్తించినవ్యక్తులకు గ్రామస్థాయిలో 05.11.2024 నుండి 15.03.2025 వరకు అక్షరాస్యత తరగతులు నిర్వహించాలని తెలియ చేశారు. తదుపరి 200 గంటల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి మార్చి, 2025 మూల్యాంకన పరీక్ష గ్రామ స్థాయిలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం విధుల్లో భాగస్వామ్యం అయిన వారికి సమయోచితంతో కూడిన పారితోషకం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈజూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా స్థాయి కమిటీ సభ్యులు జిల్లా వయోజన విద్య అధికారి డిప్యూటి డైరెక్టర్ పి పొసయ్య నాయుడు, పిడిఎడిఎ ఎన్వీబిఎస్ మూర్తి, ఐసిడిఎస్ పిడి కే కృష్ణకుమారి, డీఈవో కే వాసుదేవరావు, డిపిఆర్ఓ తరఫున ఎం లక్ష్మణా చార్యులు, డీఎస్డీవో పీ వీణాదేవి, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఎమ్.నాగలతలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ వాల్మీకి రామాయణం అధ్యయనం చేయాలి

**- వాల్మీకి జయంతిలో ఐటీడీఏ పీవో సింహాచలం**




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ప్రపంచంలోనే వాల్మీకి రామాయణం గొప్ప కావ్యమని, అందుకు ప్రతీ వ్యక్తి రామాయణం చదవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బందితో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ వాల్మీకి రామాయణం అనేది గొప్ప గ్రంథం అని ఈ రామాయణ గ్రంధాన్ని అందరూ చదివి అవగాహన చేసుకుంటే రానున్న తరాల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. వాల్మీకి రామాయణం నాగదేవర లిపిలో గోదావరి నది తీరాన వాల్మీకి రామాయణం ప్రారంభించారని, కొంతకాలం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం చేరుకొని అక్కడ రామాయణం రాసి అదేవిధంగా అక్కడినుండి శ్రీలంక చేరుకొని అక్కడ రామాయణాన్ని పూర్తిచేసి వాల్మీకి మహర్షి చనిపోయారని కొన్ని గ్రంథాల్లో తెలుస్తుందన్నారు.

వాల్మీకి రామాయణం సుమారు 83 వేల పదాలతో 24 వేల శ్లోకాలు రచించి ఏడు ఖండాలుగా విభజించడం జరిగిందని ఆయన అన్నారు. రాముడు దేవుడని వాల్మీకి రామాయణం ద్వారా ప్రపంచానికి తెలిసిందని ఆయన అన్నారు. వాల్మీకి రామాయణం చదివి అవగాహన చేసుకుని ఇతరులకు రామాయణం గురించి తెలియజేయాలన్నారు. అదేవిధంగా గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, ఐటిడిఎ ఏపిఓ జనరల్ డిఎన్వి రమణ, ఎస్ఓ టి.మార్తమ్మ, పిహెచ్ఓ చిట్టిబాబు, ఉపాధి హామీ పథకం ఏపీడి జి.శ్రీనివాసరావు, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, ఎడియం & హెచ్ఓ జి.శిరీష,సిడిపివోలు సంధ్యారాణి, ప్రసన్నలక్ష్మి, లక్ష్మి తదితరులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ స్వామి, గిరిజన సంక్షేమశాఖ కార్యాలయ సూపర్డెంట్ బి.కిషోర్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, చక్రధర్, ఆర్.వెంకటేశ్వరరావు, రాజారెడ్డి, రమణి, హెల్త్ మానిటరింగ్ సెల్ అధికారి ఝాన్సీ, బి.రాజు,శ్రీనివాస్,భీమ్‌రెడ్డి,విల్సన్‌బాబు,నాగభూషణం, హెచ్‌డిఎఫ్‌సి మేనేజర్ టి.మురళి, ఎంపిహెచ్ఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో వాల్మీకి జయంతి కార్యక్రమం

**- పాల్గొన్న ఆర్డీఓ కె.శ్రీరమణి**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** గురువారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలోవాల్మీకిమహర్షిజయంతి కార్యక్రమం నిర్వహించారు.దీనిలోభాగంగా ఆర్డీఓ కె.శ్రీరమణి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆమె మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మరియు ధర్మ, సత్య సమాజ సేవకు చేసిన ఘనమీయమైన సేవలను గుర్తు చేశారు. అలాగే వాల్మీకి మహర్షి జీవిత మార్గదర్శకాలను మనం అనుసరించాలని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డిప్యూటీ తహశీల్దార్ ఎం.వి.భానుకుమార్, నారాయణ,రాజు, సత్తిబాబు, ఆనంద్, రమేష్‌కుమార్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర ఇన్ఫోటెక్ (ఏఎంఆర్) సంస్థ అక్రమ వసూళ్ళు ...!

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** కూటమి ప్రభుత్వంలోనూ మైన్స్ సీనరేజి వసూలు బాధ్యతను సుధాకర ఇన్ఫోటెక్ కే మైన్స్ అధికారులు కట్టబెట్టారు. గతంలో మైన్స్ అధికారులే సీనరేజి వసూలు చేసి ప్రభుత్వా ఖజానాకు జమ చేసేవారు. కానీ వైసీపీ దానికో దోపిడీ మార్గాన్ని ఎన్నుకుని, సీనరేజి వసూలు బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించారు. రాష్ట్రవ్యాప్తంగా మైనింగ్ జరిగే అన్ని జిల్లాల్లోనూ ఇదే విధానం అమలు చేశారు. జిల్లాలో ప్రభుత్వ అనుమతులు ఉన్న అన్ని రకాల మైనింగ్ ఖనిజాన్ని తరలించే ప్రతి వాహనానికి, ప్రతి ట్రిప్‌కు జీఎస్టీతో కూడిన ఇన్‌కమ్ ట్యాక్స్ నిబంధనలకు లోబడి రశీదును సీనరేజి వసూళ్ళ అనుమతులు పొందిన సుధాకర సంస్థ రాయల్టీ వసూళ్లకు రెండు రకాల రసీదులతో తెగబడింది. జీఎస్టీ తో ఒరిజినల్ రసీదు అన్ని అనుమతులుఉన్నలీజుదారులకు ఇస్తూ, లీజు అనుమతులు లేని అక్రమార్కులకు పెద్ద ఎత్తున నకిలీ బిల్లులు అందజేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. విజిలెన్స్ మైనింగ్ అధికారులు లీజులు లేని వారిపై చర్యలకు వెనకాడుతున్నారు. నకిలీ బిల్లులతో మైనింగ్ అధికారులను భయపెట్టే స్థాయిలో మైనింగ్ మాఫియా దందా సాగుతోంది. సహజ సంపద కొల్లగొట్టేస్తున్నారు. జిల్లాలో ఇసుక మినహా ఏ ఖనిజ సంపదన్కెనా తరలించే వాహనాలు రోడ్డుపై రావడానికి వాస్తవంగా ప్రభుత్వానికి సీనరేజి చెల్లించాలి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రతిరోజు సుమారు 1000పైచిలుకు లారీలు, టిప్పర్లు అలాగే 500లకిపైగా ట్రాక్టర్లు రోజు వేలాది ట్రిప్పులు తిరుగుతున్నాయి. అయితే లీజులు ఉన్న యజమానులకు జిఎస్టీ బిల్లులు ఇస్తూ, లీజులు లేని అక్రమార్కులకు నకిలీ బిల్లులు ఇస్తున్నారు. అక్రమ మైనింగ్ దారుల నుంచి నకిలీ రాయల్టీ బిల్లులతో దోపిడీ చేస్తున్నారు. ఒక యూనిట్ ఖనిజానికి రూ.650 వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం దృష్టిలో లీజులు ఉన్న ఖనిజానికే వసూళ్ళు చేస్తున్నట్లు జీఎస్టీ రశీదులు ఇచ్చి, దొంగ రశీదులతో అక్రమార్జనకు పాల్పడుతున్నారు. మూడు క్యూబిక్ మీటర్లు ఒక యూనిట్‌గా కొలుస్తారు. అలా యూనిట్ ఖనిజానికి 650 రూపాయలు చొప్పున సీనరేజ్ వసూలు చేస్తూ అక్రమ మైనింగ్‌దారులకు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలుస్తోంది. జీఎస్టీ రశీదులలో చాలా తక్కువగా వసూళ్ళు ప్రభుత్వానికి చూపిస్తూ ప్రభుత్వాన్ని కట్టాల్సిన సీనరేస్ డబ్బులను చెల్లించడం లేదు. ఇప్పటికీ 40 కోట్లు పైగా సేన రోజు బకాయిలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. దోపిడీ మొత్తం దొంగ రశీదులతోనే కానిచ్చేస్తున్నారు. ప్రత్తిపాడు, రౌతులపూడి, ఏలేశ్వరం, పెద్దాపురం, తుని ప్రాంతాల్లో మైన్స్ ఉన్నాయి. ఇక్కడ ప్రభుత్వ అనుమతి కలిగిన మైన్స్ నామమాత్రం ఉండగా, అనధికార మైన్స్ వందల సంఖ్యలో కొనసాగుతున్నాయి.వీటి నిర్వహణకు ప్రభుత్వం నుంచి గానీ, కనీసం పంచాయితీల నుంచి గాని, మైనింగ్ అధికారుల నుంచీ గాని ఎటువంటి అనుమతులు ఉండవు. ఈ అక్రమ మైన్స్ నిర్వాహకులు పంచాయితీ దగ్గర నుంచి రాష్ట్రస్తాయి వరకూ అన్ని ప్రభుత్వ శాఖల పెద్దలతోనూ, నాయకులతోనూ డబ్బులు మాట్లాడుకుని అనధికార మైన్స్ నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడే సుధాకర సంస్థ తమ చేతివాటానికి, అక్రమ దందాకు తెరలేపినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి పద్ధతిగా జీఎస్టీ సహా చెల్లించే రశీదులను అడ్డు పెట్టుకొని, తన సొంత రశీదులను చెలామణిలోకి తీసుకువచ్చింది. అనధికారి కంగా మైన్స్ నిర్వహించేవారికి ఈ రశీదులను వందల సంఖ్యలో అందజేస్తోంది. ఒక్కో రశీదు ఒక ట్రిప్పునకు పనిచేయనుండగా, దీని కోసం ప్రతి రశీదుకు రవాణా చేస్తున్న యూనిట్ల ఖనిజాన్ని బట్టి రూ.5600 నుంచి రూ.650 వరకు ఈ సంస్థ నకిలీ బిల్లులతో రాయల్టీ వసూళ్ళకు తెగబడుతోంది.

**నెలకు వందల కోట్ల అక్రమార్జన ?**

ఉమ్మడి గోదావరి జిల్లాలో రోజుకి 1000కి పైగా వాహనాలు లారీలు, టిప్పర్లు, మరోవైపు ట్రాక్టర్లు మట్టి, గ్రావెల్, రాయి వంటివి అనధికారికంగా తరలిస్తున్నాయి. ఈ వాహనాలు రోడ్డుపై తిరగడానికి సుధాకర సంస్థ అందజేస్తున్న రశీదులను వినియోగిస్తారు. కాగా ప్రతీ చెక్‌పోస్టు వద్ద సుధాకర (ఎ.ఎం.ఆర్.) సంస్థ ఏర్పాటు చేసిన ఉద్యోగులు ముగ్గురు లేక నలుగురు ఉంటారు. వారు ఈ నకిలీ రశీదును పరిశీలన చేసి వదిలేస్తున్నారు. ఇలా ప్రతీరోజు సుమారు వందలాది వాహనాలు వేలాది ట్రిప్పులకు పైగా టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్ల ద్వారా 8 వేల ట్రిప్పులకు పైగా తమ సొంత నకిలీ రశీదులను అంటగడుతూ , అధికారులను చర్యలు తీసుకుని ఇవ్వకుండా రూ.కోట్ల ప్రభుత్వ ధనానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ నకిలీ రశీదుల ఆదాయానికి అలవాటు పడి ఎంతకైనా తెగిస్తున్నారు. అన్ని శాఖల అధికారులకు మామూళ్ళు ప్రతి నెలా అందుతుండడంతో ఈ దందాకు పూర్తి సహకారం అందిస్తున్నారు. మైనింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవినీతికి అలవాటు పడ్డారని, అందుకే పూర్తిగా తనిఖీలు మరిచిపోయారని చెబుతున్నారు. ఎక్కడికీ తనిఖీల నిమిత్తం కదలకుండా ఆఫీసులో ఏసీ రూముల్లో ఫ్యాన్ కింద కూర్చుని నెలనెలా లక్షల్లో మామూళ్ళు అందుకుంటున్నారన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. అందుకే అధికారులకు ఫిర్యాదులు అందుతున్న వాటిని సైతం పట్టించుకోవడం లేదట. సుధాకర్ ఇన్ఫోటెక్ అక్రమ వసూళ్ళు, నకిలీ రసీదులపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పూర్తిస్థాయి విచారణ చేసి నకిలీ రశీదులతో వసూళ్ళు ఆపాలని, అక్రమ మైనింగ్ దారులను అరికట్టాలని లీజులు పొందిన యజమానులు కోరుతున్నారు.

## ఇనికదశలో వరి పొలాలు... నష్టాల ఊబిలో అన్నదాతలు



గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ : ఆరుగాలం శ్రమించి అన్నదాతలు పండిస్తున్న పంటలను వరుణదేవుడు ఆదిలోనే హంసపాదు పెట్టాడు. ఆగస్టు నెలలో కురిసిన భారీవర్షాలకు, వరదలకు రాష్ట్రవ్యాప్తంగా సంభవించిన విపత్తు కారణంగా లోతట్టు ప్రాంతమైన గొల్లప్రోలు మండలంలో వాణిజ్య పంటలు, వరి పైరు గంగ పాలైన సంగతి తెలిసిందే. వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం సీతానగరం, లక్ష్మీపురం, బలబద్రం, చేబ్రోలు, ఏపీ మల్లవరం, ఏకేమల్లవరం ప్రాంతాలలో వరద ప్రవాహానికి తట్టుకుని మిగిలిన వరి పంట పొలాలు ఈనికదశ పేగులు పొట్టదశకు చేరుకోవటంతో ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వానలకు ఇనికదశలో ఉన్న వరిపొలాలు రైతులకు తీరని నష్టం కలుగుతుందని గొల్లప్రోలు పట్టణానికి చెందిన గాజుల రాజబాబు అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వరి కంకెలు బయటపడి పాలు తోడుకునే సమయంలో ఈదురుగాలులు, వర్షాలు ఏర్పడితే పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయని పేర్కొన్నారు. ఇప్పటికే సీతానగరం, లక్ష్మీపురం, గొల్లప్రోలు ఆయకట్టు రైతులు ఎకరాకి రూ.20వేలు చొప్పున పెట్టుబడులు అప్పులు చేసి పెట్టామన్నారు. ఇప్పటికే 2014లో చేసిన సొసైటీ బ్యాంకులలో అప్పులు తీరక సొసైటీ బ్యాంకులకు రైతన్నలు వడ్డీలు వడ్డీలకు పెనాల్టీలు చెల్లించుకుంటూ వస్తున్నామన్నారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో విడతల విడతలుగా రైతు రుణమాఫీ అమలు జరగలేదు. 2019లో గద్దెక్కిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ వైపు వైకాపా ప్రభుత్వం కన్నెత్తి కూడా చూసిన దాఖలాలు లేవు. అప్పటినుండి ఎప్పటి వరకు రైతులు పరిస్థితి అధ్వానంగా మారిందని గాజుల రాజబాబు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఈ సంవత్సరం రైతులకు తొలకరి సాగు చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు రుణమాఫీ తక్షణం అమలుపరిచి పిఠాపురం నియోజకవర్గంలో అన్నదాతలను ఆదుకోవాలని, దేశానికి అన్నం పెట్టే రైతు దుస్థితిపై ప్రభుత్వం దృష్టి నిలపాలని అన్నదాతలు కోరుతున్నారు.

# ముంపు సమస్యకు పరిష్కారం

**- మెర్లపాలెం, లొల్ల గ్రామాల్లో సైఫాన్ల పునర్నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా**

**- రూ.3 కోట్లతో రెండు సైఫాన్ల నిర్మాణం - ఎమ్మెల్యే సత్యానందరావు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రతి ఏటా అధిక వర్షాల వల్ల ముంపుకు గురవుతున్న రైతులను ఆదుకోవడం కోసం తగు చర్యలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఆత్రేయపురం మండలం మెర్లపాలెం, లొల్ల గ్రామాల ముంపు నీరు దిగడానికి ఆస్కారం లేకపోవడంతో వర్షాకాలంలో పంటలు ముంపుకు గురై రైతులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవడానికి తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో, నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో నిధులు మంజూరు అయినట్టు సత్యానందరావు వెల్లడించారు. వర్షపు ముంపు నీరు వెళ్లేందుకు ఉన్న సైఫన్లను పునర్నించేందుకు 2 కోట్ల 92 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయితే రెండు గ్రామాల రైతులకు మేలు జరుగుతుందని సత్యానందరావు తెలిపారు.

## గొల్లప్రోలులో ఘనంగా దుర్గమ్మ జాతర



గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ : శరన్నవరాత్రి మహెూత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణ సూరంపేటకు చెందిన శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు వెన్న శ్రీను, యావన సూర్యనారాయణ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి జాతర మహెూత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. జాతర మహెూత్సవంలో భాగంగా వివిధ రకాల వేషధారణలతో సీతారాములు, పార్వతీ పరమేశ్వరులు, ఉమాశంకర్లు, మహంకాళి, లవ కుశలు, యమధర్మరాజు ఇలా వివిధ రకాల వేషధారణలో పలు ట్రాక్టర్లపై గొల్లప్రోలు పురవీధులలో అంగరంగ వైభవంగా జాతర మహెూత్సవాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని తిలకించేందుకు పురవీధులలో మహిళలు భక్తులు బారులు తీరారు. కొంతమందిమహిళా భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారి వేషధారణకు హారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమం శుక్రవారం తెల్లవారుజాము వరకు కొనసాగుతుందని శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు యావన సూర్యనారాయణ, వెన్న శ్రీనివాసు,వెన్నబాపిరాజు,వెన్న కొండభద్రరావు ,పెద్దిశెట్టి బాబ్జి,రేల సత్యనారాయణ, వేగిశెట్టి పుల్లయ్య కుటుంబ సభ్యులు తెలియపరిచారు.

## జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో మల్లేష్‌కు కాంస్య పతకం

**- సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు కృష్ణాజికి ఐదవస్థానం కైవసం**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవాలో ఈనెల 14 నుండి 18 వరకు జరిగిన జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో కొత్తగూడెం నేతాజీ వ్యాయామ శాలకు చెందిన వి.మల్లేష్ మాస్టర్ 3 విభాగంలో 105 కేజీల కేటగిరీలో కాంస్య పతకం, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మహంతి వెంకట కృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) ఐదవ స్థానం కైవసం చేసుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.వి.రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో కూడా పోటీ చేసి సత్తా చాటినట్లు తెలిపారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మహంతి వెంకట కృష్ణాజి గతంలో జాతీయ స్థాయి పోటీలలో ఎనిమిది, తొమ్మిది స్థానాల నుంచి ఐదవ స్థానానికి రావటం చాలా గొప్ప విషయమని తెలిపారు.ఈ గెలుపొందిన క్రీడాకారుల ను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, బోగాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరా మకృష్ణ ప్రసాద్, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి.రామిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ గుగులోత్ శోభనాయక్ (ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్), ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పసగడ రాజేష్, ఎర్రమల సీతారామిరెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, గ్రీన్ భద్రాద్రి అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి తదితరులు అభినందించడం జరిగింది.

## రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ నేడే రాక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కు అధికారిక పర్యటనలో భాగంగా రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు శుక్రవారం నగరానికి వస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ కార్యదర్శి, డి.శ్రీకాంత్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సేవా ప్రాజెక్టులతోపాటు రోటరాక్ట్ క్లబ్బులను కూడా ఆయన సందర్శిస్తారని వివరించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు చేబ్రోలు గ్రామంలో ఉన్న ఆదర్శ ఇంజనీరింగ్ కాలేజీలో గోల్డెన్ జూబీ క్లబ్ స్పాన్సర్ చేసిన రోటరాక్ట్ క్లబ్ ఆదర్శ ను సందర్శించి అక్కడ ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం 11 గంటలకు అచ్చంపేటలో గ్రామంలో నిర్వహిస్తున్న రక్షత మంచినీటి పథకాన్ని సందర్శిస్తారు. అక్కడ ప్రాజెక్ట్ చైర్మన్ చెలికాని సూర్యారావు స్వాగతం పలుకగా గ్రామీణులతో కొద్దిసేపు సంభాషిస్తారు. అనంతరం 11 గంటలకు రోటరీ వృద్ధాశ్రమాన్ని సందర్శిస్తారు. ప్రముఖ న్యాయవాది వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్ జీవీ కృష్ణకుమార్ స్వాగతం స్వీకరించి ఇన్‌మేట్స్‌తో వారి బాగోగులు ఆరోగ్య అంశాలను అడిగి తెలుసుకుంటారు. అనంతరం 12 గంటలకు కాకినాడ టూ టౌన్స్ సమీపాన ఉన్న రోటరీ చేయూత భవన్‌ని సందర్శిస్తారు. అనంతరం రామ్‌కోసాలో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ బోర్డు మెంబర్స్‌తో ఇష్టాగోష్టి సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు భానుగుడి జంక్షన్‌లో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా గవర్నర్ ప్రారంభించి ప్రజలకు మొక్కలను అందజేస్తారు.

అనంతరం నాలుగు నలభైకి వివేకానంద పార్క్ అన్నా క్యాంటీన్ సమీపాన ఉన్న రోటరీ పబ్లిక్ టాయిలెట్స్‌ను సందర్శిస్తారు. గవర్నర్ కి స్వాగతం ప్రాజెక్ట్ చైర్మన్ బి.అజయ్ రెడ్డి పలుకగా ఆ ప్రాజెక్టును సందర్శిస్తారు. సాయంత్రం ఐదు గంటలకు రోటరీ బ్లడ్ బ్యాంకు ను సందర్శించగా బ్లడ్ బ్యాంక్ కమిటీ చైర్మన్ ఉదయభాను బ్లడ్ బ్యాంకు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు రోటరీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ ముఖ్యఅతిథిగా పాల్గొని సభ్యుల ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయవలసిందిగా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్, కార్యదర్శి డి.శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి కార్యక్రమం



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : గురువారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆమె మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మరియు ధర్మ, సత్య సమాజ సేవకు చేసిన ఘనతేయమైన సేవలను గుర్తు చేశారు. అలాగే వాల్మీకి మహర్షి జీవిత మార్గదర్శకాలను మనం అనుసరించాలని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు త్రులకి సత్యనారాయణరావు, విజ్జపు రాజశేఖర్, మున్సిపల్ డి ఇ.ఎస్.ప్రకాశరావు, ఆర్వో వేదుల చంద్రశేఖరం, మేనేజర్ యు.జ్యోతిరాణి, వీర్రాజు, తాతాజీ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఘనంగా వాల్మీకి జయంతి



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక వాల్మీకి నగర్‌లో గిరిజన ప్రభత యువశక్తి ఆధ్వర్యంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు వర్రపు చిన్నబ్బాయి అధ్యక్షతన వాల్మీకి జయంతి నిర్వహించారు. స్థానిక ఎంపీటీసీ లోకులయాదగిరిశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడువర్రపు అప్పారావు, రాజబాబు, బోదారపు శ్రీను, బుడం బాబురావు, లవకుశల ,రాంబాబు, నేతల అచ్చారావు,బొర్ర రమణ, పాపని మహేష్, మహిళలు, స్వరూప, సౌందర్య,వాల్మీకి పెద్దలు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు..

# పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో చర్చించాలి

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో సమగ్రంగా చర్చించాలని ఆ తర్వాతే తుది రూపం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కాకినాడ సుందరయ్య భవన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతే లక్ష్యం అంటూ ఆరు కొత్త పాలసీలను ప్రకటించారన్నారు. ఇందులో భాగంగా 20 లక్షల ఉద్యోగాలతోపాటు రూ.30 లక్షల కోట్లు పెట్టుబడులు రాబోయే 5 ఏళ్లలో వస్తాయంటే కడుపు నిండిపోయిందన్నారు. ఇంతవరకు మూడు పారిశ్రామిక విధానాలు అయ్యాయని ఏం ప్రగతి సాధించారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. కనీసం సమీక్ష చేశారా? ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎంతమందికి ఉపాధి లభించిందన్నారు. గత సీఎం జగన్ ఎన్నికలకు ముందు విశాఖలో సమావేశం పెట్టి 24 లక్షల కోట్లు వస్తాయని ప్రకటించారన్నారు. ఇప్పుడేమో చంద్రబాబు 30 లక్షల కోట్లు అంటున్నారని, 20 లక్షల ఉద్యోగాల సంగతి పక్కన పెడితే ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని శ్రీనివాసరావు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో డీఎస్సీ పెట్టి ఉపాధ్యాయ ఖాళీలు పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారన్నారు. 4 నెలలు గడిచినప్పటికీ నేటికీ దాని ఊసే ఎత్తడం లేదన్నారు. డీఎస్సీ ఎప్పుడు పెడతారనేది రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ కూడా ఇప్పుడు లేరన్నారు. కాకినాడలోనే 2008లో 10 వేల ఎకరాలతో సెజ్ ప్రారంభించారన్నారు. పుష్కరకాలం దాటినప్పటికీ నేటికీ పరిశ్రమలు రాలేదన్నారు. ఇప్పటివరకు అక్కడ ఎన్ని పరిశ్రమలు పెట్టారు? ఎంతమందికి ఉపాధి లభించిందనేది ప్రభుత్వం తేల్చి చెప్పాలన్నారు. నేడు వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించిందని ఈ రాష్ట్రంలో వరి పంట చాలా ప్రధానమని దానికి ఎందుకు గిట్టుబాటు ధర పెంచలేదన్నారు. ప్రపంచంలో ఆకలి సూచికలో భారతదేశం 121వ స్థానంలో ఉందని దీనిపై మోడీ కచ్చితంగా సమాధానం చెప్పి తీరాలన్నారు. మన రాష్ట్రంలోనే పారిశ్రామికవేత్తలు లక్ష కోట్లు ఎగ్గొట్టారన్నారు. దమ్ముంటే అవన్నీ ముక్కు పిండి వసూలు చేయాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. గతంలో జగన్మోహన్ రెడ్డి చేసిన మోడీ జపాన్ని చంద్రబాబు చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ చేతిలో కీలుబొమ్మలా మారారని విమర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రజల ఆమోదం లేకుండానే వందల ఎకరాలను లాక్కుని ఆదానీ చేతిలో పెట్టాలని చూస్తున్నారన్నారు. స్థానిక గిరిజనులు ప్రతిఘటిస్తున్నా ముందుకు వెళ్లడం శోచనీయమన్నారు. రాష్ట్ర విభజన తర్వాత గత పదేళ్లలో రెండు ప్రభుత్వాలు మారినా ఎంతమందికి ఉపాధి కల్పించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలను భ్రమల్లో పెట్టి మోసం చేయడం తగదని ప్రభుత్వానికి హితవు పలికారు. పరిశ్రమల అభివృద్ధిలో కీలకమైన పాత్ర కార్మికులది. విశాఖపట్నం ఎస్ఇజడ్‌లో హఠాత్తుగా రాత్రికి రాత్రి లాకౌట్ ప్రకటించడంతో 1000 మంది కార్మికులు వీధుల్లో పడ్డారన్నారు. ఉన్న పరిశ్రమలు మూతపడుతుంటే కొత్త పరిశ్రమలు ఎక్కడ నుంచి వస్తాయని ప్రశ్నించారు. బడా పారిశ్రామికవేత్తలకు అడ్డుగోలు భూ పంపిణీ కార్యక్రమాలను నిలుపుదల చేయాలన్నారు. సెజ్ పేరుతో రాష్ట్రంలో రెండున్నర లక్షల ఎకరాలు భూములను సేకరించగా అవన్నీ ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిల్లో పరిశ్రమలు పెట్టకపోతే రైతులకు తిరిగి ఇవ్వాలన్నారు. తుఫానుల సమయంలో కూడా వేట లేక ఉపాధి కరువై ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వేట నిషేధ పరిహారాన్ని తక్షణం విడుదల చేయాలని, కాకినాడ జిల్లాలో ఏలేరు ఆధునీకరణ తక్షణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్ 8 నుంచి 15వ వరకు ప్రజాపోరు పేరుతో వారంరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై, అధిక ధరలకు వ్యతిరేకంగా నిరుద్యోగానికి వ్యతిరేకంగా, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, విశాఖ ఉక్కు పరిరక్షణ, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసి రాష్ట్రవ్యాప్తంగా మండల, జిల్లా కార్యాలయాల్లో ప్రజాపోరు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ ట్రూ అఫ్ చార్జీలు అనేది చట్టవిరుద్ధం.

వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా చేపడుతు న్నామన్నారు. జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నూతన మద్యం విధానంపై మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులు ఇష్టారాజ్యంగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. స్థానికులు, మహిళలు అనుమతులు తీసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేని చోట్ల ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏవి నాగేశ్వరరావు, కాకినాడ జిల్లా సిపిఎం కన్వీనర్ ఎం.రాజశేఖర్, దువ్వ శేషబాబ్జి, కే.ఎస్.శ్రీనివాస్, కరణం ప్రసాదరావు పాల్గొన్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాస్‌ల దినోత్సవం




**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాస్ ల దినోత్సవాన్ని ఎస్.బి. మోటార్స్ (మారుతి కార్ల డీలర్) ఆవరణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎస్.బి. మోటార్స్ అధినేత మట్టపల్లి రామకుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు ఎవరు చేయాలసిన పనిని వారు నిర్వర్తిస్తే అధినేతగా ఎవరిని ఏమీ అనాలసిన అవసరం రాదన్నారు. ఎప్పుడేనా, ఎవరినైనా గధమాయించినా, ఆది వారి వృత్తి నిపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడం కోసమే తప్ప, వ్యక్తిగతంగా ఎటువంటిది ఉండదని అధినేతగా తన అభిప్రాయాన్ని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన క్లబ్ అధ్యక్షుడు మరియు ఎస్.బి. మోటార్స్ జనరల్ మేనేజర్ మద్దుల వి.ఎస్.శ్రీరామ గుప్త మాట్లాడుతూ 300 కోట్ల టర్నోవర్, వెయ్యికి పైగా ఉద్యోగులు కలిగిన ఎస్.బి. మోటార్స్‌కి అధినేతగా రామకుమార్ లోని సింప్లిసిటీ, మంచితనం, ఉద్యోగుల పట్ల తీసుకునే కేరింగ్ వల్లనే, ఇక్కడ ఎక్కువ కాలం పని చేయడానికి మొగ్గు చూపిస్తారని అన్నారు. ఆయనలోని మంచి గుణాలు అనుసరించడం ద్వారా మన కెరీర్‌ని వృద్ధి చేసుకోవాలని కోరారు. అనంతరం ఎస్.బి. మోటార్స్ అధినేత మట్టపల్లి రామకుమార్ ని దుశ్శాలువాతో, పూల మాలలతో సత్కరించి, ఎస్.బి. మోటార్స్ ఉద్యోగుల మధ్య అభినందన సత్కారం చేశారు. ఈకార్యక్రమంలో క్లబ్‌కార్యదర్శి వెన్నా కుమారస్వామి, ట్రెజరర్ ఉలగంటి రాఘవరావు, అడ్మిన్ గ్రంధి లక్ష్మి వసంత కుమారి, కక్కిరాల బుచ్చిరాజు,మోటమర్రి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థకు 6వ. వార్షికోత్సవ శుభాకాంక్షలు

– సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టా భాస్కర రావు



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక సహాయం చేస్తూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించు కోలేని పరిస్థితుల్లో ఉన్న వారికి వైద్యం నిమిత్తం సహాయం చేసి ఎన్నో ప్రాణాలను నిలబెట్టిన సంస్థ గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ. ఈ ఉభయ రాష్ట్రాల్లో కష్టాల్లో ఉన్నటువంటి వారు ఎవరైనా సరే కులం, మతం, ప్రాంత బేధాలు చూడకుండా మేమున్నాం అంటూ భరోసానిస్తూ ఎన్నో నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపిన ఈ గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ నేటికీ ఆరు వసంతాలు పూర్తి చేసుకుని ఏడవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా సంస్థ కుటుంబ సభ్యులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులందరికీ ఆరవ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ గత ఏడు సంవత్సరాలుగా కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్న సంస్థ సభ్యులందరికీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టా భాస్కరరావు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన కొన్ని సంస్థలనుండి ఉత్తమ సేవాసంస్థగా పలురకాల అవార్డులను, కొన్ని రికార్డ్స్ ను అందుకున్నామని అందులో ఈ సంవత్సరంలో బంగారునంది అవార్డును స్వీకరించడం సంస్థ సభ్యులందరికి ఆనందాన్నిచ్చిందని తెలియజేసారు.

## ఆదిత్యలో సంస్కృతభాషకు ఆదికవి - వాల్మీకి జయంతి వేడుకలు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సంస్కృత సాహిత్యంలో పెరెన్నిక గల కవి వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.యల్ నాయుడు మాట్లాడుతూ హిందువులుగా జన్మించిన ప్రతిఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శకావ్యం రామాయణమని, అటువంటి మహాకావ్యాన్ని అందించిన వాల్మీకి మహర్షి జయంతిని ప్రతి ఏటా అక్టోబర్ 17వ తేదీన జరుపుకుంటామని ఆయన తెలిపారు. ఈరోజును పురస్కరించుకుని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతిని కళాశాల ప్రాంగణంలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. సంస్కృత సాహిత్యంలో మొదటి పురాణగాధను రచించారు కాబట్టి ఆయనకు ఆదికవి అనే బిరుదు పొందినట్లు ఆమె తెలిపారు. రామాయణం, మహాభారతం వంటి మహా గ్రంధాలు జీవితంలో ఆధ్యాత్మిక. నైతిక విలువలు నేర్పే పాఠవాలుగా ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్.బృందంవారు కళాశాల ప్రాంగణంలో వేడుకలు నిర్వహించినందుకు ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. నాగశ్రీకాంత్, గణిత అధ్యాపకులు భాష్యం, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి మరియు ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

## రామాయణం వంటి దివ్య గ్రంధాన్ని అందించిన మహెూన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ఇతిహాసాలకు సంబంధించి ఆదికావ్యంగా చెప్పుకునే రామాయణ గ్రంథాన్ని ఈ సమాజానికి అందించిన మహెూన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్... బీసీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. వాల్మీకి చిరకాలం తపస్సు ఫలితంగా స్వయం మహర్షి అయ్యారన్నారు. రామాయణం వంటి మహాకావ్యాన్ని సమాజానికి పరిచయం చేసిన మహెూన్నత వ్యక్తి ఆదికవి వాల్మీకి అని ఆయన కొనియాడారు. బోయవాడైన ఒక సాధారణ మనిషి మహాఋషిగా మరి రామాయణం వంటి దివ్యమైన గ్రంథాన్ని రచించిచడం గొప్ప విశేషమని, మహర్షి వాల్మీకి జీవిన విధానాన్ని ప్రతిఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా పెద్దాపురానికి చెందిన రచయిత్రి, గాయిని బి.నాగమణి పాడిన "విశిష్ట వాల్మీకి మహర్షికి– వందనం" అంటూ పాడిన పాట ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పేనాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారులు ఎం.సుబ్బారావు, ఎన్.రాజేశ్వరి, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, వెనకబడిన తరగతుల శాఖ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల పోషణ, ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జంతు హింసా నివారణ సంఘం ఆశ్రయంలో ఉన్న పశువుల పోషణ, ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారును ఆదేశించారు. గురువారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మున్సిపల్, పశుసంవర్ధన, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి కాకినాడ లోని జంతు హింసా నివారణ సంఘం (ఎస్.పి.సి.ఏ) నిర్వహణ అంశాలపై సమీక్షించారు. ఇటీవల తరచుగా వర్షాల కురుస్తూ చిత్తడి వాతావరణం నెలకొలకొంటున్న నేపద్యంలో ఎస్పిసిఏ ఆశ్రయంలో ఉన్న పశువుల ఆలనాపాలన ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి వ్యాధులు సోకకుండా చూడాలని, తగిన పరిమాణంలో పశువులకు దానా సరఫరా చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రస్తుతం ఎస్పిసిఏ నిర్వహిస్తున్న తీరుపై పరిశీలన అధికారిగా జాయింట్ కలెక్టర్ ను నియమించామని, లోపాల సవరణ, సమర్థ నిర్వహణ అంశాలపై సూచనలతో ఈ నెల 24వ తేదీలోగా నివేదిక సమర్పించాలని కోరినట్లు ఆయన తెలియజేశారు. ఎస్పిసిఏ ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, షాపుల అద్దెల ద్వారా ఎస్పిసిఏకు రావలసిన ఆదాయాలను సక్రమంగా వసూలు చేయాలని కాకినాడ మున్సిపల్ కమీషనర్‌కు సూచించారు. ఎస్పిసిఏ ఆశ్రయంలో ఉన్న పశు పక్ష్యాదుల ఆలనా పాలనకు చేపడతున్న చర్యలపై జంతుప్రేమి కులకు వివరించి అపోహలకు, ఆందోళనలకు గురికుండా చూడా లని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డిప్యూటీ కమీషనర్ మనోహర్, ఎంహెచ్ఓ డా.పృథ్వి, పశుసంవర్ధక శాఖ జెడి డా.సూర్యప్ర కాషరావు, కాకినాడ అర్బన్ తహశిల్దారు జితేంద్ర పాల్గొన్నారు.


## పంచాయతీలలో పారిశుద్ధ్యం పనులులోపిస్తే సహించేది లేదు

– ఎంపీడీవో యాదగిరిశ్వరరావు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామపంచాయతీలలో పరిశుద్య పనులు లోపిస్తే సహించేది లేదని ఎంపీడీవో యాదగిరి శ్వరరావు హెచ్చరించారు. గురువారం మండల పరిషత్ సమావేశపు హాలు నందు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. సానిటేషన్ : వీదులు, పబ్లిక్ రోడ్స్, ఇన్స్టిట్యూషన్స్ , బర్రియల్ గ్రౌండ్స్ శుభ్రపరుచుట కొరకు,ఎస్ డబ్ల్యూ పిసి నిర్వహణ, క్లాప్ మిత్రాలను ఏర్పాటు చేసుకోవటం, డస్ట్ బిన్స్ వాడకం, వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్,క్లోరైనేషన్ చేయుట.,ఫ్రైడే డ్రై డే రోజు హెూసింగ్ డే చేయుట,శ్రమదానం కార్యక్రమం,ప్రతి డి ఏ ఎక్కువ ఇ – సర్వీసులు చేయుట కొరకు,హెూసింగ్‌కు సంబంధించి నాట్ గ్రౌండింగ్ గ్రౌండింగ్ చేయడం, ప్రతి వారం స్టేజ్ కన్వర్షన్స్ తెచ్చుట తదితర విషయాలు పై రివ్యూ సమావేశం నిర్వహించారు.

## అమ్మవారికి సామూహిక కుంకుమార్చన



**కొవ్వూరు,మేజర్‌న్యూస్:** ఆశ్వయుజ మాస పౌర్ణమి పురస్కరించు కొనిగురువారం కొవ్వూరు పట్టణంలోని గోదావరి నది తీరం పవిత్ర గోష్పాద క్షేత్రంలో వేంచేసి యున్న శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత సుందరేశ్వర స్వామి ఆలయం నందు బాలా త్రిపురసుందరి అమ్మ వారికి గులాబి పువ్వులతో అలంకరించి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మానెపల్లి సుందర గణేష్ శాస్త్రి మట్లాడుతూ పౌర్ణమి పర్వదినాన అమ్మవారిని దర్శించుకుని పూజించిన వారి కుటుంబంలో సిరిసం పదలు కలిగి కష్టాలు తొలగుతాయని, ఆ కుటుంబం సుఖ సంతోషా లతో విరజిల్లుతుం దని, తెలిపారు. అనంతరం ఆలయం నందు అమ్మవారి ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## బ్రాహ్మణ ఐక్యతను చాటేవిధంగా కార్తీక వనసమరాధన



కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో నగరములో ఉన్న అన్ని బ్రాహ్మణ సంఘాల ను కలుపుకుంటూ కార్తీక వన సమారాధన నిర్వహించాలన్న అంశానికి సమావేశం ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన స్థానిక రామారావుపేటలోనున్న పద్మనాభ ప్రింటర్స్ ప్రాంగణంలో సేవా సంఘ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పసుమర్తి మాట్లాడుతూ ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కాక అందులో అందరినీ భాగస్వామ్యం చేయడం వంటి ఆశయాలు నెరవేరయ్యాయి అన్నారు. కార్తీక సమారాధన అందరూ కలిసి నిర్వహించడం ద్వారా బ్రాహ్మణుల ఐక్యత చాటుకోవడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సంఘం తాలూకు సభ్యత్వ అధికార పత్రము, రసీద్ పుస్తకాలు మరియు డోనర్స్ సర్టిఫికెట్లను సంఘ ముఖ్య సలహాదారులు ముంజులూరి విశ్వేశ్వరరావు యల్లాప్రగడ పద్మనాభస్వామిలు సంయుక్తంగా విడుదల చేశారు. అనంతరం సమావేశంలో అనేక అంశాలను కూలంకషంగా క్షుణ్ణంగా చర్చించారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.వో.లో వైదిక కమిటీల ఏర్పాటుకు అంగీకారం తెలపడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు సంయుక్తంగా ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించారు. సంఘ ఆధ్వర్యంలో బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని అదే విధంగా వారికి అత్యవసర సమయంలో అండగా నిలబడాలని మరియు ఆర్థికంగా చేయూతనివ్వాలన్న అంశాలకు కూడా సమావేశం ఆమోదం తెలిపింది. ధార్మిక కార్యక్రమాలు నిర్వహణకు మరియు వేద స్వస్తి వంటి సభలకు అందరూ భాగస్వాములు కావాలని సమావేశం పిలుపునిచ్చింది. అందరి గృహాలలో వేద ఆశీర్వచన వంటి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ద్వారా హిందూ ధర్మ పరిరక్షణకు దోహదపడుతుందన్న అభిప్రాయాన్ని సమావేశంలో సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేసినప్పుడు త్వరలో కార్యాచరణ చేపట్టాలని సమావేశం తీర్మానించింది. బ్రాహ్మణులు చేపడుతున్న సత్ కార్యక్రమాల విజయవంతానికి రాజకీయ నాయకుల సహాయ సహకారాన్ని కూడా తీసుకోవాలన్న అభిప్రాయానికి సమావేశం ఆమోదం తెలిపింది. ప్రతీ నెలా కమిటీ సమావేశం నిర్వహించడం ద్వారా జరిగిన కార్యక్రమాలపై సమీక్ష రానున్న కాలంలో చేపట్టవలసిన అంశాలపై సలహాలు తీసుకోవాలన్న అభిప్రాయానికి కూడా సమావేశం ఆమోదం తెలిపింది. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవడానికి ఆర్థికంగానూ స్వయంపాకరూపంలోను చేయూత నివ్వాలన్న ప్రతిపాదనకు కూడా సమావేశం ఆమోదం తెలిపింది. సంఘ ఆధ్వర్యంలో ఇప్పటివరకు జరిగిన సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందించిన దాతలకు మరియు కమిటీ సభ్యులకు సమావేశంలో కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలుపుకుంటూ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు సాలగ్రామ సర్వేశ్వర శర్మ, భమిడి శివ మూర్తి, గౌరవ అధ్యక్షులు వేదపండితులు హెూత శివ భాస్కర్, చీమలకొండ కృష్ణమూర్తి, గరిమెళ్ల లక్షినారాయణ శర్మ, దివి శ్రీనివాస్ ఆచర్యులు, అయ్యగారి వెంకటేష్, తనికెళ్ళ రాంబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు డా॥ యాతగిరి పరశురామ్, కార్యదర్శి ప్రొద్దుటూరి బాలాజీ విశ్వనాథ్‌శర్మ, కోశాధికారి కప్పగంతుల సాయిరాంశర్మ, ప్రచార కార్యదర్శి ఆకోండి సూర్య, ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణమూర్తి, ఉప కార్యదర్శి మర్ల జగన్నాధ్ శర్మ, అకౌంట్స్ తేజామూర్తుల శ్యామలరావు, కార్యవర్గ సభ్యులు బీజేపీ సుబ్బారావు, దేవులపల్లి సాయిరాం, విశుభోట్ల సత్యనారాయణ, కల్లూరి రామకృష్ణ, కొంపెళ్ళ వెంకట సుబ్బారావు, బీజేపీ మోహనరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వాత్సల్య వృద్ధాశ్రమం నందు వృద్ధులతో కలిసి పుట్టినరోజు వేడుకలు




**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** చిన్ననాటి నుండే సేవా భావాలను పెంపొందించుకుని, నిస్సహాయకులకు, నిర్భాగ్యులకు సేవ చేయడం అలవాటుగా మారాలనే సంకల్పంతో కుటుంబంలో ప్రతీ శుభకార్యాలను వాత్సల్య వృద్ధాశ్రమం నందు వృద్ధులతో కలిసి జరుపుకోవడం జరుగుతుంది అని పెద్దేవం గ్రామస్తులు కాశివిశ్వ నాథం తెలిపారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని వాత్సల్య వృద్ధాశ్రమం నందు పెద్దేవం గ్రామస్తులు కాశీ విశ్వనాథం మను వడు శరత్ కాశీ విశ్వనాథ శ్రీజన్ పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు వృద్ధులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. వాత్సల్య వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మధ్యాహ్నం భోజనాలను అందించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథ మాట్లా డుతూ కుటుంబంలో ప్రతి పుట్టినరోజు వేడుకలను వృద్ధులతో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంద న్నారు. పిల్లల పుట్టినరోజు వేడుకలు ఇలాంటి వృద్ధాశ్రమంలో నిర్వహించడం వలన రానున్న రోజుల్లో చిన్నారులలో సేవా తత్పరత కలుగుతు ందని తెలిపారు. తల్లిదండ్రులు బిడ్డలకు చిన్ననాటి నుండే సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్ర మంలో శరత్ కాశీ విశ్వనాథ శ్రీజన్ ,నాయనమ్మ బాలా త్రిపుర సుందరి నాన్న జగదీష్ అమ్మ సురేఖ అక్క నిత్యశ్రీ బాలా త్రిపుర సుందరి బాబాయ్ సతీష్ అత్తయ్య అరుణ పాల్గొన్నారు.

## వార్షిక మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలుపుదల

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు పట్టణ పరిధిలో 33/11 కెవి పరిధిలో వార్షిక మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 08:00 గంటలు నుండి మధ్యాహ్నం 01:00 గంటలు వరకు11/ కెవి రైల్వేస్టేషన్ ఫీడర్ సప్లై నిలుపుదల చేయనున్నట్లు ఆ ఫీడర్ పరిధిలో బాపూజీ నగర్, లాయర్స్ కాలనీ, చిన్న వెంకటేశ్వర స్వామిగుడి ఏరియాలలో కరెంటు సప్లై నిలుపుదల చేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## కార్పొరేట్ హాస్పటల్స్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు అందించేలా అందించాలి



సామర్లకోట, మేజర్ న్యూస్ : కార్పొరేట్ వైద్య సేవలకు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. కాకినాడ జిల్లా సామర్లకోట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడారు.వైద్యులు పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తూ,ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు సాధించాలన్నారు.నేతలు అధికారులు ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేయగా,ఇప్పుడు మళ్లీ మరింత అభివృద్ధి చేసే అవకాశం లభించింది అన్నారు.ఆసుపత్రికి కావలసిన పలు అంశాలనుమెడికల్ ఆఫీసర్ అమల తెలుపగా,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చిన్నరాజప్ప హామీ ఇచ్చారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి బాబు, బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో పలు గిరిజన గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూల రామాయణ రచయిత, సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడు మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం రంపచోడవరం వాల్మీకిపేట సమీపంలో ఉన్న వాల్మీకి విగ్రహానికి రంపచోడవరం మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, టిడిపి మహిళా నాయకురాలు, మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి తదితరులు పూలమాలలు వేశారు. అనంతరం అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ భాస్కర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.11 కోట్లు మంజూరు చేశారు

**- ఎర్రకాలువ వలన నష్టపోయిన రైతాంగానికి త్వరలో ఇన్ ఫుట్ సబ్సిడీ అందచేస్తాం**
**- నిడదవోలు మండలంలో రు. 1,641.86 లక్షలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాం**
**- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచనలతో రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులు పాటు పల్లె పండుగను నిర్వహించుకుంటున్నాం**
**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తూ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.గురువారం నిడదవోలు నియోజకవర్గంలోని నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవల్లి మండలంలో నిర్వహిస్తున్న పల్లెపండుగకార్యక్రమానికిమంత్రికందుల దుర్గేష్‌ముఖ్య అతిథిగా స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా సదరన్ జోన్ కౌన్సిల్ సభ్యులుగా నియామకం అయిన మంత్రి కందుల దుర్గేష్ ను అట్లపాడు గ్రామస్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభినందలు తెలిపి ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందాలన్న ఆలోచనతో కూటమి ప్రభుత్వం పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా నేడు నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలను చేయడం జరిగిందని మంత్రిస్పష్టం చేశారు.ఇందులో భాగంగా నిడదవోలు రూరల్ మండలంలో రు.1,641.86 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు క్రింద రు.439.93 లక్షల రూపాయలతో 6,501కి. మీ. నిడివిగల85 సీసీరోడ్లు, రు.107.75 లక్షల రూపాయలతో 50 పశువుల షెడ్లు, రు. 10.21 లక్షల రూపాయలతో 5పనులు, ఎవెన్యూ ప్లాంటేషన్ క్రిందరు.114.42 లక్షల రూపాయలతో రహదారి ఇరువైపుల వెంబడి చెట్లునాటేకార్యక్రమం కింద 24పనులను, కాలువలకు నీటి సరఫరా ఆధునీకరణ కింద రు.242.83 లక్షల రూపాయలతో 94 పనులను, ఫీల్డ్ డిస్ట్రిబ్యూషన్ చానల్స్ అభివృద్ధికి గాను రు. 38.18 లక్షల రూపాయలతో 150 పనులకు పల్లె పండుగ కార్యక్రమం ద్వారా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా నేడు ఉండ్రాజవరం మండలంలో కాల్దారి గ్రామంలో రూ.29.50 లక్షలతో 3పనులు,సత్యవాడలో రూ.5లక్షలతో ఒక పని,చిలకపాడులో రూ.5 లక్షలతో ఒక పని, మోర్తలో రూ.36.00 లక్షలతో 7పనులు,దమ్మెనులో రూ.18 లక్షలతో 6 పనులు,తాడిపర్రులో రూ.12 లక్షలతో 2 పనులు, వెలగదుర్రులో రూ.11లక్షలతో2 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించుకోవడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగాపెరవలి మండలం అజ్జరం గ్రామంలో రూ.6.50 లక్షలతో ఒక పని, కాకరపర్రు లో రూ.8.50 లక్షలతో 2 పనులకు భూమి పూజ శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.గత ఐదేళ్లలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులు మంజూరు చేయించుకున్న తొలి ఎమ్మెల్యేని తానేనని మంత్రి కందులదుర్గేష్‌స్పష్టంచేశారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే ఉప ముఖ్యమంత్రి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దాదాపు రూ.11 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డ్రెయిన్లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఇళ్ల నిర్మాణం తదితర మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాలను అభివృద్ధి పథం వైపు తీసుకెళ్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ల పంపిణీ, రూ.1600 కోట్ల రైతు బకాయిలు విడుదల వంటి కార్యక్రమాలను చేపట్టిందని గుర్తుచేశారు. పెన్షన్లనురూ.3వేల నుండి రూ.4 వేలకు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు ఇస్తూ భరోసా కల్పిస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. సుదీర్ఘపరిపాలనఅనుభవంఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోదినేతృత్వంలో రాష్ట్రఅభివృద్ధి శరవేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు.ఇటీవలి భారీవర్షాలు వరదల కారణంగా ఎర్రకాలువ ద్వారా నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు కేబినెట్ చర్చించడం జరిగిందని నిధులు మంజూరు చేశారని త్వరలో నష్టపోయినరైతాంగానికి అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఉపాధి హామీ పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేస్తామని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు రాబోయే రోజుల్లో డ్రెయిన్లు, ఆర్ అండ్ బి రోడ్లు వంటి పనులకు ప్రాధాన్యతనిచ్చిన కూటమి ప్రభుత్వం త్వరితగతిన అన్ని పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టనుందన్నారు. నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పల్లె పండుగపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్పిసి ప్లాంట్ వద్దంటూ మున్సిపాలిటీ ముట్టడి...

**- దళితుల పట్ల వివక్ష చూపితే సహించం**
**- అధికారులకు దళిత సంఘాలు హెచ్చరిక**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** దళితుల పట్ల వివక్ష చూపుతూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే సెప్టిక్ వ్యర్థల ట్రీట్మెంట్ (ఎస్ఎఫ్టిసి) ప్లాంట్ ఏర్పాటు వద్దంటూ పలు దళిత వాడలకు చెందిన ప్రజలు, నాయకులు గురువారం మున్సిపాలిటీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ ప్లాంట్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బుధవారం నాయకులు మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్యకు వినతి పత్రాన్ని అందించిన విషయం తెలిసిందే. ఇలా ఉండగా గురువారం స్థల పరిశీలన చేసిన సందర్బంగా అడ్డగించిన కమిషనర్ ను స్థానిక ప్రజలు అడ్డగించగా దళిత ప్రజల జీవన స్థితిగతులపై అవమానకరంగా కమిషనర్ మాట్లాడినట్టు ప్రజలు తెలుపుతూ మున్సిపల్ కార్యాలయ ముట్టడి, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఆందోళనకు మున్సిపాలిటీ పరిధిలోని దళిత కౌన్సిలర్ లు నేతల హరిబాబు, పాలిక కుసుమ చంటిబాబు, మర్రి శేషారావు లు మద్దతుగా నిచ్చి పాల్గొన్నారు. ఆందోళనకు నాయకత్వం వహించిన జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ మాట్లాడుతూ ఒకరోజు ముందే కమిషనర్ కు వినతిపత్రం అందించగా ప్లాంట్ పనులకు ఏర్పాట్లు చెయ్యడం దారుణమన్నారు. పట్టణంలో ఎన్నో మున్సిపల్ ఖాళీ స్థలాలు ఉండగా దళితులు నిబదించే ప్రాంతంలోనే ఇలాంటి ప్లాంటులు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ధ్వజమెత్తరు. పైగా దళిత ప్రజలను అవమాన పరచే విధంగా కమిషనర్ మాట్లాడటం క్షమించరానిదన్నారు. ఆ మాటలను కమిషనర్ వెనక్కి తీసుకుని, తమ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ట్రీట్మెంట్ ప్లాంట్ ను వేరే ప్రదేశంలో ఉఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దాపురం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి లకు ఫిర్యాదు చెయ్యడంతో పాటు తమ ఆందోళనలు మరింత ఉధృతం చేసి ప్రాణత్యాగాలకైనా వెనకాడమని ఆయన హెచ్చరించ్చారు. ఆందోళనకు మద్దతునిచ్చిన సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు మాట్లాడుతూ ఇప్పటికే మురికి వాడలుగా ఉన్న దళిత వాడలను పట్టణంలో ఇన్న మురికి అంతటిని తీసుకువచ్చి మరింత మురికివాడగా ఎలా మారుస్తారని అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో పెద్దపులి చెరువు వద్ద, కంపోస్ట్ యార్డు కు కేటాయించిన క్వారీ గోతుల్లో, ఇతర ప్రాంతాల్లో అనేక ఎకరాలు నివాశాలకు దూరంగా మున్సిపల్ స్థలాలు ఖాళీ ఉన్నందున అక్కడ ఈ ప్లాంటును ఏర్పాటు చెయ్యాలను సూచించారు. ఈ విషయంపై రానున్న కౌన్సిల్ సమావేశంలో చర్చించి తీర్మాణం చెయ్యనున్నట్టు హరిబాబు చెప్పారు. అయితే ఈ ప్లాంటు విషయంలో స్పష్టమైన వివరణ ఇవ్వాలని కార్యాలయం లోపలికి దళిత ప్రజల్లో ప్రవేశించి నిన్నాదాలివ్వడంతో కమిషనర్ శ్రీవిద్య ప్రజలతో చర్చలు జరిపారు. గతంలో స్వచ్ఛ ఆంధ్ర పథకం ద్వారా ఈ ప్లాంట్ ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం జరిగిందన్నారు. దాని ఆధారంగానే చర్యలు చేపడుతున్నట్టు ఆమె చెప్పారు. అయితే ఈ ప్లాంట్ ఏర్పాటుకు సంభందించి ప్రజాభిప్రాయ సేకరణ ఉందుకు చేపట్టలేదని దళిత సంఘాల నాయకులు ధ్వజమెత్తరు. తమకు అవసరమైన స్థలం కేవలం 50 సెంట్లు మాత్రమే నని, అంతా భూమి లోపలే ట్యాంకులు ఏర్పాటు చేసి ట్రీట్మెంట్ నిర్వహిస్తామని, వచ్చిన నీటితో అక్కడే చెట్లునాటి వాటిని పెంచుతామని, తయారైనా ఎరువును విక్రయిస్తామని, దానివలన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగదని వివరించారు. అయితే అలాంటి ప్లాంటును ఇతర ప్రాంతాల్లో ఎందుకు పెట్టకూడదని నాయకులు ప్రశ్నిస్తూ దళితులు నివసించే ప్రాంతంలో మాత్రం ఆ ప్లాంట్ అనుమతించమని తేల్చి చెప్పారు. దానితో దీనిపై ప్రజాప్రతినిధులు, కౌన్సిల్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకోనున్నట్టు కమిషనర్ శ్రీవిద్య హామీ ఇచ్చారు. దానితో ప్రజలు ఆందోళనను తాత్కాలికంగా విరామిస్తున్నట్టు ప్రకటించి వెనుదిరిగారు. ఈ ఆందోళనలో దళిత సంఘాలు, పేటలకు చెందిన నాయకులు పోలీమాటి ప్రసాద్, గొల్లపల్లి సత్యనారాయణ, నూతలపాటి అప్పారావు, బొంతు సత్యనారాయణ, చెక్కా కుమార్, మల్లారపు సంజయ్, మహమ్మద్ జాఫర్, మూలకా చిరంజీవి, గణేష్ కాలనీ, అంబేత్కర్ కాలనీ, బ్రౌన్ పేట పేట లకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కొరకు, "ప్రజా దర్బార్ " ఏర్పాటు

**- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజల వద్దకే వెళ్లి ప్రజల సమస్యల సత్వర పరిష్కార దిశగా ప్రజా దర్బార్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనదని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. గురువారం స్థానిక తుమ్మలావ, సాయిబాబా గుడి, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో స్థానిక 35 నుంచి 40 వార్డు ప్రజలు అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కార దిశగా స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ప్రజలకు సంక్షేమ పథకాలు సజావుగా వారికి చేరుతున్నది లేనిది తెలుసుకోవడం తమకు ఒక చక్కటి అవకాశం ఈ వేదిక అని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు అందిపుచ్చుకోని వారు ఎవరైనా నేరుగా తమకు సమస్యలను దరఖాస్తు ద్వారా అర్జీ చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఇంకా ఎవరికైనా వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ పింఛన్లు అందని వారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఎన్నికలలో తాము వాగ్దానం చేసిన విధంగా 45 సంవత్సరాలు పైబడిన బీసీ ఎస్సీ, ఎస్టీ వర్గాలవారు చెందిన వారు పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వ దిశ నిర్దేశాలను అనుసరించి వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రజా దర్బార్ వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత వార్డులకు పంపి సమగ్ర విచారణ చేసి పథకాలు అందే విధంగా తప్పక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రభుత్వ గృహాలు, ఇండస్థలాలకు అర్హత కలిగిన ఎవరైనా లబ్ధిదారులు ఇంకా ఉంటే సత్వరమే అట్టివారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా శాసనసభ్యులు సూచించారు. ప్రజా దర్బార్ వేదికలో వచ్చిన దరఖాస్తులను మున్సిపల్ కార్పొరేషన్ మరియు సచివాలయ అధికారులకు పంపి అర్హులను గుర్తించి వారికి తగు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రజా వేదిక లో ఇంకేమైనా స్థానిక సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో చర్చించి సత్వరమే పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రజలు ఎవరూ కూడా ప్రజా సమస్యల నిమిత్తం ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదని తామే దగ్గర ఉండివిధంగా అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.ప్రజా దర్బార్ వేదికలో సీతంపేట, 40 వ వార్డు 69వ సచివాలయం కు చెందిన ముంగండ గోవిందు తనకు పింఛను ఇప్పించవలసిందిగా ప్రజా దర్బార్ వేదిక ద్వారా శాసనసభ్యునికి దరఖాస్తు సమర్పించుకొని ఉన్నారు. రామచంద్రరావు పేట, 64వ సచివాలయానికి చెందిన నెక్కిన నాగమణి అనే మహిళ తాను నివసించడానికి ఎటువంటి ఆశ్రయం లేదని, తాను అద్దె ఇంటిలో నివసిస్తున్నానని ఇండ్ల స్థలం కేటాయించవలసిందిగా కోరుతూ శాసనసభ్యునికి దరఖాస్తు చేసుకున్నారు. "ప్రజా దర్బార్" ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్థానిక నాయకులు బి రాధాకృష్ణ, మాజీ కార్పొరేటర్ కే వాణి, 37వ వార్డు ఇన్చార్జి టీ బాబి, 38వ వార్డు ఇంచార్జి బి రాణి, 39వ వార్డు ఇన్చార్జి వై ప్రదీప్, 40వ వార్డు ఇంచార్జ్ ఎస్ వెంకటేష్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్‌పై ఆకస్మిక తనిఖీలు, డీలర్‌పై కేసు నమోదు

**పోలవరం,మేజర్‌న్యూస్:** పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ గుంజవరం గ్రామరేషన్‌షాప్‌నెంబర్ 0503026లో గురువారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య, పోలవరం తహసిల్దార్ సాయిరాజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపులో ఉన్న బియ్యం పంచదార స్టాకును పరిశీలించారు.

## రామాయణం లాంటి మహా గ్రంధాన్ని అందించిన ప్రాతఃస్మరణీయులు వాల్మీకి మహర్షి

**- వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన...**
**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఉన్నతమైన ఆదర్శాలను, మానవతా విలువలను బోధించే గ్రంధాన్ని రాసిన వాల్మీకి మహర్షి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందులు దుర్గేష్ పేర్కొన్నారు.

గురువారం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె పండుగ వారోత్సవాల భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వేటే జీవనాధారంగా బతికి, వేటను పక్కకు పెట్టి అహింసా వాదంలోకి వెళ్లి రామాయణం లాంటి మహా గ్రంధాన్ని అందించిన ప్రాతఃస్మరణీయులు వాల్మీకి మహర్షి అన్నారు. ఒక సామాన్యుడు తలచుకుంటే ఎంత అద్భుతమైన గ్రంథం వ్రాయగలరో వాల్మీకి మహర్షి రామాయణాన్ని సంస్కృతంలో రచించి నిరూపించారని పేర్కొన్నారు. ఒక సామాన్యమైన బోయ కులంలో పుట్టి, తపస్సు చేసి, విద్వత్తును సంపాదించుకొని ప్రజా జీవితం ఏ విధంగా ఉండాలో రామ చరిత్ర ద్వారా నిరూపించిన మహానుభావులు వాల్మీకి మహర్షి అని వెల్లడించారు. మనిషి నైతిక విలువలు ఎలా ఉండాలో చెప్పిన మహనీయులు వాల్మీకి అని, ఒకే భార్య, ఒకే మాట, ఒకే బాణం అని శ్రీరాముడు చెప్పిన మాటను ప్రపంచానికి అందించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని మంత్రి కీర్తించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి బి.శ్రీనివాసరావు ఆకస్మిక మృతి బాధాకరం





**- కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా పంచాయతీ అధికారి బి.శ్రీనివాసరావు ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం అని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపివో శ్రీనివాస రావు మృతికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, ఇతర జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది నివాళులు అర్పించారు. అంతకు ముందు డెల్టా హాస్పిటల్‌కి వెళ్ళిన కలెక్టర్ ప్రశాంతి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కలక్టరేట్ లో నిర్వహించిన సంతాప సభలో కలెక్టర్ పి ప్రశాంతి తన సందేశంలో ఎంతో సౌమ్యుడు మంచితనం కలిగిన వ్యక్తిగా శ్రీనివాస రావు తగిన గుర్తింపు కలిగి ఉన్నారన్నారు. నిబద్ధత, అధికారిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం, ఉన్నతాధికారులు ఆదేశాలను అనుసరించి పనులు చేపట్టేందుకు ఎప్పుడూ ముందు ఉండే శ్రీనివాస్ మృతి వారి కుటుంబానికి, జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు.శ్రీనివాసరావు ఈ ఏడాది సెప్టెంబరు 30 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. గతంలో విశాఖపట్నం సమగ్ర శిక్ష, ఎడిషనల్ కోఆర్డి నేటర్ గా పని చేస్తూ, తూర్పు గోదావరి జిల్లాకు బదిలీపై రావడం జరిగిందన్నారు. తొలుత 1999 వ సంవత్సరంలో ముమ్మిడివరంలో ఎంపి డిఓ గా ప్రభుత్వ సర్వీస్ లో జాయిన్ అవ్వడం జరిగిందనీ తెలిపారు. తదుపరి పెద్దాపురం ఎంపిడిఓ గా, విశాఖపట్నంలో జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్ గా, డిప్యూటీ సీఈఓ డ్వామా పిడి గా విశాఖపట్నంలో విధులు నిర్వహించి ఆయా పదవులకి వన్నె తెచ్చిన వ్యక్తి శ్రీనివాసరావు అని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు మాట్లాడుతూ, నిన్న రాత్రి గుండె పోటుతో డెల్టా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం డి పివో మృతి చెందారన్నారు. కలెక్టరు, జాయింట్ కలెక్టర్, తాను, ఇతర అధికారులు హాస్పిటల్ కి వెళ్ళి నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ , జిల్లా సహకార అధికారి ఆర్. శ్రీరాములు నాయుడు, సిపివో ఎల్. అప్పలకొండ పలువురు జిల్లా అధికారులు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు.

# వారాహి అమ్మవారి దర్శనంలో సకల శుభాలు



కొవ్వూరు,మేజర్‌న్యూస్ : వారాహి అమ్మవారిని దర్శించు కుంటే ఆ కుటుంబంలో కష్టాలు తొలగి సుఖశాంతులు కలుగుతాయని వారాహి అమ్మవారు ఉపాసకులు దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని గోదావరి నది తీరం14 వ వార్డు బ్రిడ్జిపేట సమీపంలో వారాహి అమ్మవారి నూతన ఆలయ ప్రారంభం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని అమ్మవారికి పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీ వారాహి అమ్మవారి ఉపాసకులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వారాహి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించినట్లయితే ఆ కుటుంబంలో కష్టాలు తొలగుతాయని, ఐదు శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించడం వలన కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. 12 సంవత్సరాలుగా సోమలమ్మ అమ్మవారి ఉపాసకులుగా పూజలు నిర్వహిస్తున్న తమకు వారాహి అమ్మవారు కలలో దర్శనమిచ్చి మూడు రోజులలో ఆలయాన్ని నిర్మించాలని ప్రత్యేకంగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించాలని తెలిపారని అమ్మవారి ఆశీస్సులతో ఆలయాన్ని నిర్మించడంతోపాటు విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్, జనసేన నాయకులు టీవీ.రామారావు,భారతీయ జనతా పార్టీ నాయకులు పరిమి రాధాకృష్ణ విచ్చేసిన అతిరథ మహారధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 14 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వగల ప్రతాప్ , జనసేన పార్టీ ఇంచార్జ్ చీర రాం ప్రసాద్, జెపి ఇంచార్జ్ గోవింద రణప్రతాప్ జనసేన పార్టీ నాయకులు చీర విజయరాజు భక్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై తస్మాత్.. జాగ్రత్త

**- పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజు**



**పెద్దాపురం, రూరల్, మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని వాటిపట్ల ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని, పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరిరాజు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీహరిరాజు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ సూచనల మేరకు ప్రజలలో సైబర్ నేరాల పట్ల పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించడం జరుగుతుందని, దానితో పాటు ప్రజలు కూడా అవగాహన కలిగి ఉండాలని డిఎస్పి సూచించారు. ఆధార్ కార్డ్ కాపీలు ఇవ్వడం, ఓటిపిలు చెప్పడం, స్మార్ట్ ఫోన్‌లకు వచ్చే లింక్‌లను టచ్ చేసిన పుడు అకౌంట్ హ్యాక్ అయ్యి డబ్బులు పోయే ప్రమాదం ఉంద న్నారు. పండుగ వేళల్లో ఆఫర్లతో గిఫ్ట్ కూపన్లు వచ్చాయని సైబర్ నేరగాళ్ళు మెసేజ్‌లు పంపి, వాట్సప్‌లో లింక్‌లు జతచేస్తున్నారని, అటువంటివాటిపై ప్రజలు జాగ్రత్తగా ఉండాల న్నారు. లక్కీడ్రా తగిలిందని, తాము పోలీసులమని, బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేయాలని బెదిరించికాల్‌చేస్తూ బ్లాక్‌మెయి ల్లింగ్‌కు పాల్పడుతున్న వారిపై పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలని డిఎస్పి సూచించారు. సైబర్ ముఠాల మాటలు నమ్మొద్దని, వర్క్ ఫ్రం హొం పేరిట నెలకు వేలల్లో సంపాదించ వచ్చునని మోసగి స్తున్నారని, ఎవరికైనా సైబర్ నేరం జరిగినట్లయితే వెంటనే 1930 నెంబరుకు నేరం జరిగిన రెండు గంటల లోపు సమాచారం ఇస్తే వాటిని రికవరీ చేయడానికి పోలీసులకు అవకాశం ఉంటుందని, అలాగే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని డిఎస్పి శ్రీహరిరాజు తెలిపారు. ఇటీవల కాలంలో ఇటువంటి సైబర్ నేరంపై కేసు దర్యాప్తు నిమిత్తం పెద్దాపురం సిఐ క్రాంతికుమార్ పక్క రాష్ట్రాలకు వెళ్ళడం జరిగిందని డిఎస్పి తెలిపారు.